జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 03-5-2025 పేజీలు : 7




## మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో
# రెవెన్యూ సదస్సులు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు
- అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 2:

భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,మే 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు.

మిగతా 7లో...



## ఊపందుకున్న
# ధాన్యం కొనుగోళ్లు

- ఇప్పటి వరకు 82,136.74 టన్నుల కొనుగోలు - రైతుల ఖాతాల్లో రూ.130. 94 జమ
- సన్న ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

పెద్దపల్లి: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఇప్పటి వరకు 82,136.74 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా శుక్రవారం ఒక్క రోజే 15,199 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. గడిచిన యాసంగి సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 2 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇందులో 30 శాతం సన్నరకం వరి సాగు చేశారు. మొత్తం 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తా యని అధికారులు అంచనా వేశారు. ఇందులో 50 వేల టన్నుల ధాన్యం విత్తన కంపెనీలకు పోతుంది. 4 లక్షల టన్నుల వరకు కేంద్రాలకు వస్తుందని అధికారులు భావించారు. కొందరు రైతులు ధాన్యాన్ని ముందుగానే రైస్‌మిల్లర్లకు విక్రయించారు. 2.75 లక్షల టన్నుల వరకు కేంద్రాలకు వచ్చే అవకాశాలున్నాయి. జిల్లాలో వరి కోతలు ఇరవై రోజుల నుంచి నడుస్తున్నాయి. ఎనభై శాతానికి పైగా కోతలు పూర్తి కాగా, రైతులు ధాన్యాన్ని ఆరబోసి కొనుగోలు కేంద్రా లకు తీసుక వస్తున్నారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 333 కేంద్రాలకుగాను 315 ప్రారంభించారు. ఐకేపీ ద్వారా 67 కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ద్వారా 266 కేంద్రాలు, హాకా ద్వారా 4 కేంద్రాలను ఆరంభించారు.

మిగతా 7లో...

## కుటుంబ కలహాలతో
# భార్య హత్య

- కొడిమ్యాల మండల కేంద్రంలో ఘటన
- భార్యను చంపి ఏడు రోజులుగా ఇంట్లోనే...
- కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్న పోలీసులు

5 లో..

కొడిమ్యాల,మే 02,(ప్రజాజ్యోతి):

కుటుంబ కలహాలతో భార్యను హత్య చేసిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఆవుదుర్తి మహేందర్ కు గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మమత(35)కు 20 సంవత్సరాల క్రితం వివాహం కాగా సంతానలేమితో బాధపడుతున్నారు.ఈ క్రమంలో మహేందర్ కుటుంబంలో ఆస్తి తగాదాలు చెలరేగడంతో దానికి మమతనే కారణమని మహేందర్ తల్లిదండ్రులు,తమ్ముళ్లు పెళ్లి సమయంలో కట్న కానుకలు తీసుకురాలేదని మానసికంగా వేధించ సాగారు.



# మోదీ చిత్రపటానికి పాలాభిషేకం.. బీజేపీ శ్రేణుల సంబరాలు

**కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు**

**హర్షం వ్యక్తం చేసిన బీజేపీ మండల భారతీయ జనతా పార్టీ**



దేశంలోని జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (%జబూాా%) సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మాలోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు. ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ, స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని హర్షించారు. ఇది సామాజిక న్యాయం దిశగా ముందడుగు అని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందంటూ నేతలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతిఒక్కరికీ సమాన భాగస్వామ్యం ఉండాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దృక్పథానికి ఇది ప్రతిబింబం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి,బండారి మహేష్, మాలత్ ప్రకాష్,బోడ వెంకటేష్, భానోత్ పెద్దరాజు, చింతల ప్రశాంత్, మూడవతు రఘు, మామిండ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి

**ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానంలో మీడియా రంగం, పాత్రికేయులు**

**సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం**

**తెలంగాణప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నాసత్యనారాయణరెడ్డి**




**కరీంనగర్ బ్యూరో, మే 02 ,(ప్రజాజ్యోతి):** ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం , లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్టమొదటి కమ్యూనికేటర్ , దివ్య జర్నలిస్ట్ నారద మహర్షి యేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడుగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం , పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధత తో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు. సత్యం, కచ్చితత్వం, నిష్పాక్షికత అనేవి జర్నలిజం నీతికి మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ఆ దిశలో సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయ రంగాన్ని సేవా మార్గంగా ఎంచుకొని తమ రచనలు, వ్యాఖ్యానాల ద్వారా ప్రజల్లో , సమాజంలో చైతన్యం కోసం నిత్యం కృషి చేస్తున్న పాత్రికేయులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కీలకపాత్ర సమాచార రంగానిదేనిని , అలాంటి సమాచార వ్యవస్థలో పనిచేస్తున్న పాత్రికేయులందరూ గొప్ప వారన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య , గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్ , విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా , యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు , కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ కి 3కోట్ల నిధులు మంజూరు

**ఆస్తి పన్ను వసూళ్లలో 100% రాష్ట్రంలో మొదటి స్థానం**

**మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి**



**జమ్మికుంట, మే2( 0(ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూళ్లలో 100% చేసి రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానం సాధించినందుకు గాను హైదరాబాద్ లోని సచివాలయంలో మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి మూడు కోట్ల నిధుల ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూళ్లలో 100% వసూలు చేసినందుకు జమ్మికుంట పట్టణ అభివృద్ధికై 3కోట్ల నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీ మున్సిపల్ కమిషనర్ అయాజ్ కు అందజేసినట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మార్చి నెలకు ముందుగానే పన్ను వసూళ్లు పూర్తి చేయాలని కమిషనర్ అయాజ్ ను, సిబ్బందిని ఆదేశించారు. పన్ను వసూళ్లలో కష్టించి పని చేసిన మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మూడు కోట్ల నిధులు పట్టణంలోని జంక్షన్ లతో మున్సిపాలిటీ ఆదాయం సమకూర్చే వాటికి, అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్, ఆర్.ఓ వాణి, మున్సిపల్ అధికారులు మహేష్, బిల్ కలెక్టర్ మొగిలయ్య, పాషా, కుమార్,వాణి పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన బత్తుల మానస కి సన్మానం

**రాష్ట్రస్థాయిలో 13ర్యాంకు సాధించిన మానస**

**సన్మానించిన తుమ్మనపల్లి మాజీ ఎంపీటీసీ**



**జమ్మికుంట, మే2( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామానికి చెందిన యువతి బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైంది. ఈ సంద్భంగా మానస ను తుమ్మనపల్లి మాజీ ఎంపీటీసీ బొక్కల రాంరెడ్డి వణరెడ్డి ఘనంగా సన్మానం చేశారు... బత్తుల నర్సద స్వర్గీయ మల్లేశం ల కుమార్తె మానస ఎలుకతుర్తిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ హుజురాబాద్ లోని మాతృశ్రీ జూనియర్ కళాశాలలో, డిగ్రీ హుజురాబాద్ జాగృతి డిగ్రీ కళాశాలలో, పీజీ సోషియాలజీ హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో, అలాగే ఎల్.ఎల్.బిని కాకతీయ యూనివర్సిటీ లా కళాశాలలో పూర్తిచేసిందనీ నిరుపేద కుటుంబానికి చెందిన మానస ఇటీవలే రాత పరీక్షను రాసి జూనియర్ సివిల్ జడ్జి పోస్టుకు ఎంపికయ్యారనీ రాష్ట్రస్థాయిలో మొత్తం 43 మంది అభ్యర్థులు జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపిక కాగా మానస 13 ర్యాంకు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు..

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**వీర్నాపల్లి మే 2(ప్రజా జ్యోతి):** వీర్నాపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూయావత్ దేశం మొత్తం చూపు మన తెలంగాణ వైపు చూస్తున్నారు అని సీఎం రేవంత్ రెడ్డి కూలగణన తో దేశానికే మార్గం చూపరాణి అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి చెర్మన్ రాములు నాయక్, ఏఎంసి వైస్ చెర్మన్ లెంకల లక్ష్మణ్, కిసాన్ సెల్ అధ్యక్షులు లెంకల రాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుబొంగుతిరుపతి,సినియర్నాయకులు కాంతాయా,దినకర్,సంతోష్,బాబు, ప్రకాష్, సంతోష్,తులసిరం,జెలందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే 02:-**
ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మొదటి విడతల్లో పాలకుర్తి మండలానికి 594 , అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, 2 రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించ వచ్చని అన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తాహాసిల్దార్ జ్యోతి, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరస్కరణకు గురవుతున్న పెద్దంపేట దరఖాస్తులు

**- మంత్రిగారి ఆదేశాలు బేఖాతర్ చేస్తున్నారని ఆరోపణ- సింగరేణి భూసేకరణ బాధితుల కష్టాలను పట్టించుకోరా..**

**- బీజేపీ నేత మొల్మురి.శ్రీనివాస్**



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

Lr. No. C4/440/2025

Office of the Collector,
Peddapalli, dt:15.03.2025.

To
The Tahsildar, Ramagiri

Sir,

Sub:- Certificates - Peddapalli District - Frequent applications are being received from Peddampet and Mangalpalli villages which had been acquired for SCCL Mining operations - Requested to issue necessary instructions regarding issue of Meeseva/ Manual certificates for study and other purposes - Reg.

Ref:- Lr.No. C/70/2025, dt: 11.02.2025 received on dt: 18.02.2025 from the Tahsildar, Ramagiri.

***

Through the reference cited, the Tahsildar, Ramagiri has stated that frequent applications are being received from Peddampet and Mangalpalli villages which had been acquired for SCCL Mining operations and requested to issue necessary instructions regarding issue of Meeseva/ Manual certificates for study and other purposes.

In this regard, it is to inform that by doing the following exercise/ documental proofs you may reject/accept the application as per Caste G.O. 58 -Issue of Community, Nativity and Date of Birth Certificates Rules, 1997 and Caste Act 16 of 1993.

1. Visit the place/site and get proof that the applicants doesn't reside there and capture photo.
2. Check the details with R &R award/ money payments
3. Check the details with deletion of Voter Id cards list

Further, the Tahsildar, Ramagiri is hereby instructed to issue Community, Nativity and Date of Birth Certificates as per the act/ rules and similarly for issuance of other certificates i.e., Income, residence, etc., act as per the respective provisions with respect to different certificates.

Yours faithfully,
Sd/- Koya Sree Harsha
District Collector,
Peddapalli

//t.c.f.b.o.//

Superintendent-C
(Tahsildar Cadre)

**రామగిరి, మే 02 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి భూనిర్వసిత గ్రామమైన పెద్దంపేట, మంగళపల్లె గ్రామ ప్రజలకు ఇప్పుడు రెవెన్యూ శాఖ నిబంధనలు కొత్త సమస్యను సృష్టించిందని, పెద్దంపేట గ్రామంలో నివసించే వారందరికీ కులం, ఆదాయం, నివాసం, ఓబీసీ సర్టిఫికెట్లు దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయం సర్టిఫికెట్లను తిరస్కరిస్తోందనీ దీనివల్ల పలువూరు విద్యార్థులు వారి కలలకు పెద్ద మూల్యమే చెల్లించాల్సి వస్తోందనీ పెద్దంపేట గ్రామ ప్రజలు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దంపేట గ్రామానికి చెందిన పెంచాల ధర్మారావు తన కుమార్తె ఎంబిబిఎస్ పూర్తిచేసి పీజీ నీట్ కీ ద ం ఖ ా స ్ త చేయాలనుకుంటోంది. కుమారుడు గేట్ అర్హత సాధించి ఐఐటీ లో ఎంటెక్ చేయాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్నాడు. అయితే అందుకు అవసరమైన కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ల కొరకు గత నెలలోనే మీ సేవా ద్వార దరఖాస్తు చేసుకొగా. పక్షం రోజులైనా సర్టిఫికకేట్స్ రాకపోగా , తిరస్కరణకు గురయ్యాయి. విషయాన్ని గుర్తించినా పెంచల ధర్మారావు శుక్రవారం రామగిరి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి వాకబు చేయగా, రెవెన్యూ శాఖ అధికారులు "సింగరేణి భూ నిర్వసిత గ్రామములో, మీరు ఇక్కడ నివసించరనీ, అదేవిధంగా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయంటూ సర్టిఫికెట్లు ఇవ్వలేం" అని సమాధానం చెబుతున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. మా పిల్లల భవిష్యత్తు కొరకు. కష్టపడి చదివించాం. ఇప్పుడు సర్టిఫికెట్లు రాకపోవడంతో ఉన్నత విద్యను అభ్యసించాలానే వారి కలలు కలగానే మిగిలిపోతాయేమోనని ధర్మారావు వాపోతున్నారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికీ గ్రామస్తులకు నష్టపరిహారాలు పూర్తిగా చెల్లించలేదనీ, పునరావాస ప్రణాళిక పూర్తిగా అమలులో లేకున్న, ఆర్ %&% ఆర్ పూర్తవకముందే.? నష్టపరిహారం పూర్తిగా అందక ముందే, మేం గ్రామంలో నివాసం ఉండటం లేదని తీర్మానించి మా పిల్లలకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.




**మంత్రిగారి ఆదేశాలకూ విలువలేదా :**ఈ అంశంలో మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పెద్దంపేట గ్రామ ప్రజలు పూర్తిగా నివాసాలను కలి చేసేంతవరకు , వారికి అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేయాలని ఇదివరకే జిల్లా కలెక్టర్‌కు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తుచేసిన ధర్మారావు, ఆ ఆదేశాలను రెవెన్యూ అధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆరోపణలు చేశారు.

**విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేయకండి :**ఈ వ్యవహారంపై స్పందించిన బీజేపీ మాజీ ఎంపిటిసి మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇది నిఖార్సైన పరిపాలన వైఫల్యం. మంత్రి సొంత నియోజకవర్గంలోనే ప్రజలకు న్యాయం జరగకపోతే, రాష్ట్రంలో మిగతా ప్రాంతాలు ఎలా నమ్మగలవు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. తక్షణంగా సర్టిఫికెట్ల మంజూరుపై ఆంక్షలను ఎత్తివేయాలనీ, విద్యార్థుల దరఖాస్తుల గడువులు దృష్టిలో పెట్టుకొని అత్యవసరంగా చర్యలు తీసుకోవాలనీ, ఆర్ %&% ఆర్ ప్యాకేజీలు, నష్టపరిహారాల అమలుపై పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వాలనీ ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భవిష్యత్తుపై కలలే ఉండే విద్యార్థులకు, వాటిని చేరుకునే మార్గంలో ప్రభుత్వం అడ్డంకిగా మారకూడదనీ, ఇప్పటికైనా అధికారులు స్పందించాలన్నారు.

**నిబంధన ప్రకారం సర్టిఫికెట్లను జారీచేస్తాం :**
**- రామగిరి ఎమ్మార్వో సుమన్ ః**
పై విషయంపై రామగిరి తాహసిల్దార్ సుమన్ నీ వివరణ కోరగా, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, నిబంధనలకు లోబడే దరఖాస్తుదారుల యొక్క నివాస , రాబడి, కుల దరఖాస్తులను పరిశీలించి, ధ్రువపత్రాలను మంజూరు చేస్తామనీ పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రామగిరి స్వచ్ఛంద బంద్



**రామగిరి, మే 02 (ప్రజాజ్యోతి)ః**
కాశ్మీర్ పహల్గాంలో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ మే 2న రామగిరి మండల బీజేపీ, హిందూ పరిషత్ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా రామగిరి పట్టణం సహా మండలంలోని పలు గ్రామాల్లో వ్యాపారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలు మూసి బంద్‌కు మద్దతు తెలిపారు. పట్టణంలోని రహదారులు నిర్మానుషంగా మారగా, బీజేపీ మండలాధ్యక్షుడు కొండు లక్ష్మణ్ నేతృత్వంలో నాయకులు బంద్‌ను పర్యవేక్షించారు. ఆయన బంద్‌కు మద్దతు తెలిపిన వ్యాపారులకు కృతజ్ఞతలు తెలుపుతూ, హిందువులపై దాడులకు ప్రతి ఒక్కరు స్పందించాలని, హిందువులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొట్ల రాజు, బీజేపీ నాయకులు కొత్త కమలాకర్, ఇరుగురాళ్ల సంపత్, సిరారపు వెంకటేష్, గసిరెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకులం..ప్రజల కోసం పని చేద్దాం

- **మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం**
- **ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందేలా చుడండి**
- **మంచిగా పని చేసే వారిని మంచిగానే చూస్తాను**
- **ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించను**
- **కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**మల్లాపూర్ మే 02,ప్రజాజ్యోతి:**
అధికారులందరు ప్రజాసేవకులని, ప్రజల కోసం అందరూ కలిసి కట్టుగా పని చేద్దామని కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ అన్నారు.ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో,గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.కార్యాలయాలకు వచ్చే ప్రజలకు తగిన గౌరవం ఇవ్వాలని వారిని ఇబ్బంది పెట్టకుండా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి పూనుకోవాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అశ్రద్ధ చూపిన,మండల ప్రజలను ఇబ్బంది పెట్టిన సహించబోమన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఎవరి వలన అయినా సమస్య వస్తే తమా దృష్టికి తీసుకొని రావచ్చన్నారు.గ్రామలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ కార్యదర్శి బాధ్యత అని గ్రామాలకు ఇప్పుడు మీరే ప్రథమ పౌరులని గుర్తుచేసారు.ఎండలు తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో నీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని వివిధ గ్రామాల్లో నీటి సమస్యలు ఉన్నాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, నీరు ఎక్కువగారాని ప్రదేశాలకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని తెలిపారు.మిషన్ భగిరథ నీరు ప్రతి ఇంటికి వచ్చేలా చూసుకోవలన్నారు.నిత్యం ప్రజలలో ఉంటూ మండల అభివృద్ధికి అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర్ సింగ్,ఎంపిడిఓ శశి కుమార్ రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్సులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

-ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు
-ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి
-నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు-జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కరీంనగర్ బ్యూరో, మే 02, (ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్ళు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.

**5 నుంచి 20వ తేదీవరకు:**గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు.ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.



**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు:**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ %చ% ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అన్ని మండలాల్లో భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. 10 వేల 568 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులకు సంబంధించి విచారణ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పాదర్శకంగా ఎంపిక చేస్తున్నామని, పేదలలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. ఈ నెల 4న జరిగే నీట్ పరీక్షల కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం 7 పరీక్ష కేంద్రాల్లో 2975 మంది నీట్ పరీక్ష రాస్తున్నట్లు వివరించారు.ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్,జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో భార్య హత్య

– కొడిమ్యాల మండల కేంద్రంలో ఘటన- భార్యను చంపి ఏడు రోజులుగా ఇంట్లోనే...
-కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్న పోలీసులు





కొడిమ్యాల,మే 02,(ప్రజాజ్యోతి): కుటుంబ కలహాలతో భార్యను హత్య చేసిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఆవుదుర్తి మహేందర్ కు గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మమత(35)కు 20 సంవత్సరాల క్రితం వివాహం కాగా సంతానలేమితో బాధపడుతున్నారు.ఈ క్రమంలో మహేందర్ కుటుంబంలో ఆస్తి తగాదాలు చెలరేగడంతో దానికి మమతనే కారణమని మహేందర్ తల్లిదండ్రులు,తమ్ముళ్లు పెళ్లి సమయంలో కట్న కానుకలు తీసుకురాలేదని మానసికంగా వేధించ సాగారు.అయితే కుటుంబ కలహాలతో విసిగిపోయిన మహేందర్ తన భార్యను చంపాలని నిర్ణయించుకుని మండల కేంద్రంలోని స్వగృహంలో ఏప్రిల్ 26వ తేదీన హత్య చేసి,మృతురాలి తల్లిదండ్రులకు తన భార్య కనిపించుటలేదని తప్పుడు సమాచారం ఇవ్వగా మృతురాలి తల్లితండ్రులు తమ కూతురి ఆచూకీ కోసం గాలించి చివరకు కరీంనగర్ వన్ టౌన్ లో గత నెల 28 తారీకున పిర్యాదు చేశారు.కాగా కూతురి జాడ కోసం వారు అల్లుడిని నిలదీయగా అతను దాటా వేసే సమాధానాలు ఇవ్వడంతో అనుమానం వచ్చి శుక్రవారం కొడిమ్యాలలోని వారి ఇంటికి వచ్చి చూడగా తాళం వేసి ఉండడంతో చుట్టూ పక్కల వారు కూడా దుర్వాసన వస్తుందని తెలపడంతో ఇంటి లోపలికి వెళ్ళి చూడగా కుళ్ళి పోయిన స్థితిలో మమత మృత దేహం ఉండడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు.ఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు ఘటన జరిగిన తీరును పరిశీలించి మృతురాలి తల్లి రాచకొండ పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన వాణి పాఠశాల విద్యార్థులు

అభినందించిన జీఎం

రామగిరి, మే 02 (ప్రజాజ్యోతి) :రామగిరి మండలంలోని వాణి సెకండరీ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి గొప్ప ప్రదర్శనను కనబర్చారు. విద్యార్థినులు ఓ.సాహితీ 584 మార్కులు, చిప్ప.సాత్విక్ 581 మార్కులు, పి.మాన్విత 578 మార్కులను సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్-3 జిఎం కార్యాలయంలో జిఎం నరేంద్ర సుధాకర్ రావు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో చదువులో ముందుకు సాగి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అత్యధిక మండల ర్యాంకులు సాధించిన వాణి స్కూల్ యజమాన్యం, బోధనా సిబ్బందిని జిఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి.ఇ.టి. బుద్దుల తిరుపతి పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే మెరుగైన విద్య

- ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

మల్లాపూర్ మే 02,(ప్రజాజ్యోతి):ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని మల్లాపూర్ మండల జూనియర్ కళాశాల అధ్యాపకులు అన్నారు. 2025-26 విద్యా సంవత్సరం గాను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రావాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు నంచర్ల రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య, ఉత్తమమైన ఫలితాలు వస్తాయని పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని కోరారు. అనుభవం కలిగిన అధ్యాపకులు,ఉచిత పుస్తకాలు,విశాలమైన తరగతి గదులు, మైదానం, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించారు. ప్రైవేటు కళాశాలలో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో పిల్లలను చేర్పించి ఉన్నత విద్యకు దోహదపడాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద పెళ్లికి బియ్యం అందజేత



ఇల్లందకుంట, మే2 ( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కీర్తిశేషులు ఎండి రఫీ కూతురు వివాహం ఉందని పిసిసి సభ్యులు పత్తి కృష్ణా రెడ్డి కి పెళ్లి కార్డు ఇవ్వగా మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించి 50 కిలోల బియ్యాన్ని సహాయం గా అందించగా వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మూడెత్తుల మల్లేశం తెలిపారు.. ఈ కార్యక్రమంలో లాల్ మొహమ్మద్, మోత్కూర్ గణేష్, మూడేత్తుల కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నమని,

# ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారు

-నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టింది.. నిరుద్యోగ భృతి అటకెక్కించింది...

-ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ చేయడంలో విఫలమైంది.లి

-రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలి.

- ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతల్లా రేవంత్ రెడ్డి ప్రభుత్వం..

-కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవు.. ప్రజల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ సర్కార్...

-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్...




**కరీంనగర్ బ్యూరో, మే 02,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పరమాన్నం పెడతామని , నేడు అందరికీ పంగనామాలు పెడుతుందని , 16 నెలల్లో ఏ ఒక్క హామీని , 6 గ్యారంటీలను సక్రమంగా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను నిలువుల మోసం చేసిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం కరీంనగర్ జిల్లా ప్రబారి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం రోజున కరీంనగర్లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్ ఆధ్వర్యంలో యువ మోర్చా ముఖ్య నేతలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నో కోతలు కోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎగవేతలను మొదలుపెట్టారని విమర్శించారు. రాష్ట్రంలోని ఏ వర్గాన్ని విడిచిపెట్టకుండా అందరికీ అన్ని ఇస్తామని , అందర్నీ ఆదుకుంటామని మాయమాటలు చెప్పి మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు ప్రతినెల 4 వేల భృతి ఇస్తామని, వారి నోట్లో మట్టి కొట్టిందన్నారు. ప్రజాపాలనలో అప్లికేషన్ , మీ సేవలో అప్లికేషన్, గ్రామసభల్లో అప్లికేషన్ లు పెట్టుకో వాలని కాంగ్రెస్ సర్కార్ ప్రజలను గోస పెట్టింది తప్ప ప్రజలకు న్యాయం చేసిందేవిలేదన్నారు. ముఖ్యంగా ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ చేయకపోవడం వల్ల, కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి తీసుకువచ్చారని పేర్కొన్నారు. 16నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు.. మోసాల పునాదిపై ఏర్పడింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలనీ. ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఇండ్ల విషయంలో ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చి , ఏడాదిన్నర కాలమైన ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళులు ఏమీ లేవని ఆయన ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలు ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి ఇప్పటివరకు ఒక ఇల్లు కట్టించలేకపోయారన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో కూలీలందరికీ న్యాయం చేస్తామని చెప్పి ఇప్పుడు కొందరు మాత్రమే ఇస్తామని మాట మార్చిందన్నారు. పేదోళ్ళకు, అర్హులైన వారందరికీ ఇళ్ళు , రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా పరిపాలన కొనసాగిస్తుందని , ఏడాదిన్నరకి తీవ్రమైన ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ నాయకుల తప్పులకు అధికారులు బలవుతున్నారనీ, గ్రామాల్లో ప్రజలు అధికారులను నిలదీస్తున్నారని తెలిపారు. రూ. 2500 మహాలక్ష్మి పథకం ఎప్పుడు ఇస్తారని, అవ్వాతాతలకు 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రతి ఊళ్లో ప్రశ్నించే పరిస్థితి కొని తెచ్చుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ యే నన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ పై చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు బీజేవైఎం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో బీజేవైఎంను మరింత బలోపేతం చేయడానికి తగిన కార్యాచరణతో ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగాసూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు శశిధర్ రెడ్డి, శ్రీరాముల శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు అశోక్,సంపత్,అనిల్,సాయి,అజయ్,జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధికార ప్రతినిధులు రమేష్,ప్రసన్న,సాయి కృష్ణరెడ్డి,ప్రశాంత్, పొన్నాల రాం,అరుణ్,ప్రదీప్,శివారెడ్డి,బండిసాగర్,వినయ్,వంశీకృష్ణ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు..

# స్టాఫ్ బాల్ ఛాంపియన్షిప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల్ టౌన్,మే 3, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలో వివేకానంద మినీ స్టేడియంలో 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ క్రీడలను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డివైస్ఓ రవికుమార్, మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్పల్లి సుధాకర్,మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్,శరత్ రావు, చిట్ల మనోహర్,జంగిలి శశి, యం.ప్రశాంత్,హరి శంకర్, వెంకటేష్, వేణుగోపాల్ అబ్బర్వర్, కొప్పుల శర్మ, శ్రీరామ్, గౌతం వివిధ జిల్లాల సెక్రటరీ లు మరియు 470మంది క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి

- జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ ఇంటర్ పరీక్ష ఫలితాలపై అసంతృప్తి

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**మల్లాపూర్ మే 02,ప్రజాజ్యోతి:** విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్, అధ్యాపకులతో ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్న విద్యార్థులు వెనుకబడి పోవడానికి కారణాలను అన్వేషించాలన్నారు. మల్లాపూర్ మండలానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కేవలం ఆరు శాతం ఉత్తీర్ణత సాధించడం పై అధ్యాపకులను మందలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల బోధన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని చెప్పారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు. విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులకు సూచనలు అందిస్తూ జవాబుదారీగా నిలవాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని పేర్కొన్నారు. అధ్యాపకులు తమ విద్యాబోధనలో ఎలాంటి లోపం లేదని విద్యార్థులు కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని, కళాశాలలో మౌలిక సదుపాయాలు లేవని పలువురు అధ్యాపకులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని,అవసరమైన బాత్రూములు, మరుగుదొడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ,కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మండలాలకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా

# వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**వాజేడు, మే 02, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ల ఆదేశాలతో వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల పెద్దగంగారం గ్రామంలో వైద్య సిబ్బంది సికిల్ సెల్ అనీమియా(కొడవలి ఆకారంలో రక్త కణం) వ్యాధి నిర్ధారణ పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. అనంతరం హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వ్యాధి అనేది ఒక వారసత్వ రక్త రుగ్మత, ఇది రక్త కణాలను కొడవలి ఆకారంలో మార్చడానికి కారణం అవుతుంది, ఇది హిమోగ్లోబిన్ అనే ప్రోటీన్ లోపం వల్ల వస్తుంది, మన శరీరం మొత్తం రక్త ప్రసరణ జరగాలంటే సాధారణంగా రక్త కణం డబుల్ డంబెల్ ఆకారంలో ఉంటుందని, కానీ కొన్ని ప్రతికూల పరిస్థితులు,జన్యు పరమైన మార్పుల వలన కణం యొక్క ఆకారము పూర్తిగా మారిపోయి అర్ధ చంద్రాకారం(కొడవలి) ఆకారంలో తయారవుతుందని, దీనివలన రక్తప్రసరణ సాఫీగా జరగక అడ్డుపడుతూ ఉంటుందని, రక్త శాతం ఎప్పుడు తక్కువగా ఉంటుందని, అలాగే ఎముక మజ్జలో రక్తం తయారవడం(ఉత్పత్తి అవడం) జరగదని, కొడవలి ఆకారంలో ఉండే కణ వ్యాధి వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఎంతమందికి ఉన్నాయో తెలుసుకునేందుకు పరీక్షలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, ఏఎన్ఎం సుమలత, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి నిరసనగా కోరుట్ల లోశాంతియుత ర్యాలీ

- వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకునేంత వరకు పోరాడుతాం
- మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ సిద్ధికీ డిమాండ్



**కోరుట్ల,మే 02 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన వక్ఫ్ ప్రొటెక్షన్ బిల్లు 2025 పై కోరుట్ల పట్టణానికి చెందిన ముస్లింలమైన మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని కోరుతూ కోరుట్ల శికారి పంపు నుండి అర్డిఓ కార్యాలయం వరకు పాదయాత్ర భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు ఈ బిల్లులోని అంశాలు ముస్లిం సమాజ హితానికి విరుద్ధంగా ఉండడమే కాకుండా దేశంలో నీ ముస్లింలు ఆస్తులుగా దేవుని పేరు మీద ఇచ్చిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ హక్కులను కుదిరించేందుకు గల నిబంధనలు ఉన్నాయని భావిస్తున్నాం ముస్లిం సమాజ పక్షం నుంచి ఎలాంటి సూచనలు లేకుండా ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ఇట్టి విషయం మమ్మల్ని తీవ్రంగా కలిసి వేసింది అన్నారు ముఖ్యంగా వక్ఫ్ బోర్డు పరిరక్షణ కమిటీలలో ముస్లిం చేతరులను చేర్చడం వంటి ప్రతిపాదనను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం ఇది ముస్లిం సమాజ భావోద్వేగాలను తీవ్రంగా వ్యతిరేకంగా ఉండడమే కాక వక్ఫ్ ఆస్తుల స్వతంత్రతను భంగపరిచే చర్యగా భావిస్తున్నాం అందువల్ల మా విన్నపాన్ని పరిగణించి కేంద్ర ప్రభుత్వానికి మీ అభిప్రాయాలు చేరవేసి వక్ఫ్ ప్రొటెక్షన్ బిల్ 2025ను వెంటనే వెనక్కి తీసుకునేలా మా విన్నపాన్ని ప్రాధాన్యతతో పరిగణించాలని కోరుతున్నామన్నారుజి ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మైనారిటీ సోదరులు మత పెద్దలు కోరుట్ల యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఊపందుకున్న...

**(మొదటిపేజీ తరువాయి)**

ఇప్పటి వరకు 189 కోట్ల 71 వేల రూపాయల విలువైన 82,136.74 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 10,152 మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు. ఇందులో దొడ్డు రకం 81,308.30 టన్నుల ధాన్యాన్ని, సన్నరకం 828.44 టన్నుల ధాన్యాన్ని కొను గోలు చేశారు. ఆన్‌లైన్‌లో 96 శాతం ధాన్యం కొనుగోళ్ల వివరాలను నమోదు చేయగా, 56,700.76 టన్నుల ధాన్యానికి సంబంధించి 7,016 మంది (69 శాతం) రైతుల ఖాతాల్లో 130 కోట్ల 94 రూపాయలును జమ చేశారు. పది రోజుల క్రితం వరకు ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరిగింది. కేంద్రాలను ఆరంభించారు గానీ, రైస్‌మిల్లుల అలాట్‌మెంట్‌లో జాప్యం జరిగింది. 25 శాతం బ్యాంకు గ్యారంటీలు ఇవ్వనిదే ధాన్యం కేటా యింపులు చేయరాదనే నిబంధన ప్రభుత్వం విధిం చింది. బ్యాంకు గ్యారంటీలు సమర్పించడంలో రైస్ మిల్లర్లు కావాలనే జాప్యం చేశారని తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం విధించిన మద్దతు ధర చెల్లించేం దుకు ధాన్యంలో తేమ 17 శాతానికి మించి ఉండకూ డదు. ఇది యాసంగి సీజన్ కావడం తో వరి కోసిన తర్వాత నాలుగైదు రోజులకే నిర్ణీత తేమ శాతం వచ్చిం ది. కానీ కొనుగోళ్లలో జాప్యం జరగడం వల్ల ధాన్యం బాగా ఎండిందని రైతులు తెలిపారు. 26వ తేదీ నాటికి కేవలం 28,404 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొను గోలు చేశారు. ఆ తర్వాత నుంచి ధాన్యం కొనుగోళు ఊపందుకుంటున్నాయి. కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ కేంద్రాల్లో వేగంగా తూకం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

### మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో

# రెవెన్యూ సదస్సులు నిర్వహణ

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 2:**
భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,మే 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు ఫీట్లు కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి 600 ఫీట్ల లోపు కట్టేలా చూడాలని అన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ధర్మారం మండలంలో 650 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక ఎంపిక చేసి ఇంచార్జ్ మంత్రి కి ప్రతిపాదనలు పంపుతామని అన్నారు. అర్హుల జాబితాను ఇంచార్జి మంత్రి ద్వారా ఆమోదింప జేసుకొని లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చర్యలు చేపడతామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓలు బి.గంగయ్య, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసిల్దార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.